# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

Recognised by the Govt. of A.P. Vide G.O. 15 Edn., Dt. 13.01.1988, Permanent Member of A.P.S.C.S.J. Staff Council Vide G.O. Ms.No. 287 GAD Dt. 09.07.1997

(AFFILIATED TO SCHOOL TEACHERS' FEDERATION OF INDIA)

Chennupati Bhavan,Gaganmahal Road No.7, Domalguda, Hyd.-29;Ph .No: 27677242 Fax No: 27650366. email: utftelangana2014@gmail.com

అధ్యక్షులు : ఎ.నర్సిరెడ్డి,ప్ర.ఉ. 9490300678

ప్రధానకార్యదర్శి : చావ రవి,స్కూ.అ. 9490300571


ప్రచురణార్థము

Date: 21-10-2016

## పండితులు, పిఇటిల అప్‌గ్రేడేషన్ నిర్ణయంపై TSUTF హర్షం

రాష్ట్రంలో గల 2487 భాషా పండితుల పోస్టులు, 1047 పిఇటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌లుగా అప్‌గ్రేడ్ చేయాలన్న రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం చేయటంపై తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ పోస్టులను 100శాతం పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలి. డిగ్రీలో సంబంధిత సబ్జెక్టు ఉన్నవారికే ప్రమోషన్‌లు ఇవ్వాలని టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.నర్సిరెడ్డి, చావ రవిలు కోరినారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు వలెనే రాష్ట్రంలోని మహిళా ఉపాధ్యాయినులకు 90 రోజుల చైల్డ్ కేర్ లీవు ఇవ్వాలని చేసిన నిర్ణయం వలన మహిళా ఉపాధ్యాయులకు పిల్లలపై శ్రద్ధ చూపడానికి అవకాశం ఏర్పడుతుంది. 10వ పిఆర్‌సి సిఫారసుల ప్రకారం 2 సంవత్సరాల చైల్డ్ కేర్ లీవ్ ఇవ్వాల్సి ఉంది.

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పోరాటాల ఫలితంగా ప్రభుత్వం పండిట్, పిఇటిల పోస్టుల అప్‌గ్రెడేషన్‌కు అంగీకరించింది. 20 మార్చి 2015న విద్యాశాఖ ముఖ్య కార్యదర్శితో జరిగిన చర్చలు మరియు 10 ఫిబ్రవరి 2016న ఉపముఖ్యమంత్రి & విద్యాశాఖామంత్రి శ్రీ కడియం శ్రీహరిగారితో జరిగిన చర్చలలో ఇచ్చిన హామీ ప్రకారం పండిట్, పిఇటిల పోస్టుల అప్‌గ్రెడేషన్ మరియు చైల్డ్‌కేర్ లీవ్‌పై మంత్రివర్గంలో నిర్ణయించారు.

ఎ.నర్సిరెడ్డి
అధ్యక్షులు

చావ రవి
ప్రధాన కార్యదర్శి